## ꠰꠰ "శ్రీమద్భగవద్గీత" – శ్రీ అన్నమాచార్య సంకీర్తన – 14.11.2020 ꠰꠰

**01.** పల్లవి : తే శరణమహం । తే శరణమహం ।
శైశవ కృష్ణా తే శరణం గతోస్మి ॥ ॥ తే శరణమహం ॥

**02.** చరణం : దశవిధావతార ధర్మ రక్షక మూర్తి ।
దశమస్తకాసుర దళన ।
దశదిశా పరిపూర్ణ తపనీయ స్వరూప ।
దశావరణ లోక తత్త్వాతీత ॥ ॥ తే శరణమహం ॥

**03.** చరణం : సహస్రలోచన సంతత వినుత ।
సహస్రముఖ శేషశయనా ।
సహస్రకర కోటి సంపూర్ణ తేజా ।
సహస్రార దివ్య చక్రాయుధా ॥ ॥ తే శరణమహం ॥

**04.** చరణం : అనంత చరణా సర్వాధారాధేయ ।
అనంతకర దివ్యాయుధా ।
అనంత నిజకల్యాణ గుణార్ణవా ।
అనంతా శ్రీ వేంకటాద్రి నివాసా ॥ ॥ తే శరణమహం ॥

- - -